## బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి 20ఏళ్ల జైలు

గణపురం, అక్టోబర్ 16 : మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించి బ్లాక్‌మెయిల్ చేసిన నిందితుడు కీర్తి నరేశ్‌కు భూపాలపల్లి కోర్టు 20 ఏళ్లు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై మచ్చ సాంబమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. గత సంవత్సరం సెప్టెంబర్‌లో గాంధీనగర్ గ్రామానికి చెందిన కీర్తి నరేశ్ అదే గ్రామానికి చెందిన బాలికతో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, సెల్ఫీ ఫొటోలు దిగి, బ్లాక్‌మెయిల్ చేసి, చాటింగ్ చేయాలని వేధిస్తూ, లేకుంటే తనతో దిగిన ఫొటోలు యూట్యూబ్, వాట్సాప్‌ల్లో అప్‌లోడ్ చేస్తానని భయభ్రాంతులకు గురి చేశాడు. అంతటితో ఆగకుండా లైంగికంగా వాడుకున్నాడని బాలిక తండ్రి పోలీసులు ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్సై మ్యాక అభినవ్ కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. అనంతరం చిట్యాల సీఐ పూర్తి స్థాయిలో విచారణ జరిపి కోర్టులో ఆధారాలు రుజువు చేయగా జడ్జి పీ నారాయణబాబు నిందితుడు నరేశ్‌కు 20 ఏండ్ల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు. పీపీ విష్ణువర్ధన్‌రావు కోర్టులో వాదన వినిపించగా చిట్యాల సీఐ వేణుచందర్, గణపురం ఎస్సై మచ్చ సాంబమూర్తి, కోర్టు కానిస్టేబుల్ శ్వేత సాక్షులను కోర్టులో హాజరుపరిచారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**మీ ఆదాయం, మీ చేతుల్లో**
★అందరు ఉన్న స్థితి నుండి ఉన్నతి స్థితికి చేరాలనుకునే వారికి శుభవార్త, పార్ట్/ ఫుల్ టైం పనిచేస్తూ నేలకు 50 వేల నుండి 1లక్ష వరకు సంపాదించుకునే అవకాశం. సంప్ర: 9848931457.
NTW-00

**WANTED**
jobs Apply Now!
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**
★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**CHANGE OF NAME**
★I, Almin, Abuwani, S/o. Madat Ali Abuwani, H.No. 8-8-54, Khojamohalla, Warangal-506002, Changed my name and shall hereafter be known as Almin Madat Ali Abuwani.
NT-6211

**VEHICLES FOR SALE**
TATA ACE FACE LIFT HT/ USED/ 2017 TS29T1839, ASHOK LEYLAND DOST RLS FSD BS IV/ USED/ 2017 TS07UE2970, HONDA CB SHINE/ NEW/ 2019 TS03EW7996, BAJAJ PULSAR NS 200/ NEW/ 2020 TS03ALTR9057, BAJAJ PULSAR NS 125/ NEW/ 2022 TS24KTR6264, HONDA CB SHINE DISC/ NEW/ 2022 TS24JTR7747, YAMAHA MT 15/ NEW/ 2022 TS26G7492, Hero Glamour XTEC/ NEW/ 2022 TS25G1471, SUZUKI GIXXER/ NEW/ 2022 UR, HONDA ACTIVA 6G/ NEW/ 2022 TS24G7946, HONDA CB SHINE DISC/ NEW/ 2023 TS24LTR4357, HERO PASSION XTEC/ NEW/ 2022 TS24H2703, BAJAJ PULSAR 150 DTS-I (ABS)/ NEW/ 2020 TS03FD4919.
KANAKADURGA FINANCE LTD
Cell: 9100068945

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సంక్షేమం

- పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు
- కారెక్కిన బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కావిరి అర్జున్



బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువా కప్పుతున్న జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు, పక్కన రోడ్లు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్

ఏటూరునాగారం, అక్టోబర్ 16 : ప్రజల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. సోమవారం మండలంలోని రొయ్యూరు, శంకరాజుపల్లి గ్రామాలకు చెందిన సుమారు 150 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా గ్రామ కమిటీ అధ్యక్షులు ఆత్కూరి రాంబాబు, కుర్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కావిరి అర్జున్‌కు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి, రోడ్లు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింహారావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకునే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం, స్కీంలు అందుతున్నాయన్నారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ, నాయకపోడు సేవా సంఘానికి చెందిన నాయకులు శేఖర్, లక్ష్మీనారాయణ, రాజు, నర్సింహులు, సందీప్, రమేశ్, నరేశ్, లక్ష్మణ్, సాయి కుమార్, రాజారాం, రంజిత్, శంకరాజుపల్లికి చెందిన తాండ్ర మహేశ్, ఆత్కూరి దాసుబాబు, ఆత్కూరి సాయి, సతీశ్, మహేశ్, వేణు, ఎర్రయ్య, ఎల్లయ్య, పెంటయ్య, జాగాటి పోషాలు, లంక రామ్మూర్తి, బతుకమ్మ, కృష్ణ నరేశ్ ఉన్నారు. కార్యక్రమాల్లో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, మాజీ అధ్యక్షుడు కూనూరు మహేశ్, నాయకులు వలి బాబా, తాడూరి రఘు, మెరుగు వెంకటేశ్వర్లు, గండపల్లి నర్సయ్య, కోట నర్సింహులు, కాళ్ల రామకృష్ణ, ఆరీఫ్, రొయ్యూరు ఉప సర్పంచ్ అల్లంల చంటి, కూనూరు చిరంజీవి, దేవుల పల్లి సమ్మయ్య, ఎంపీటీసీ జాడి లక్ష్మీనారాయణ, నూకల లక్ష్మీనారాయణ, జిట్ట ఈశ్వర్ పాల్గొన్నారు.



ఎస్‌వోటు జీఎంకు వినతిపత్రం ఇస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

## లాభాల వాటాను వెంటనే ఇప్పించాలి

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 16 : సింగరేణి కార్మికులకు రావాల్సిన లాభాల వాటాను వెంటనే ఇప్పించాలని కోరుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) భూపాలపల్లి నాయకులు సింగరేణి ఎస్‌వోటు జీఎం వెంకటస్వామికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ రాక ముందే సింగరేణి కార్మికులకు రావాల్సిన 32 శాతం లాభాల వాటాను పంపిణీ చేయనున్నట్లు యాజమాన్యం ప్రకటించిందని, కోడ్ నేపథ్యంలో చెల్లింపులు ఆపడంతో దసరా పండుగ సందర్భంగా కార్మికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వెంటనే లాభాల వాటాను ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య, నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

**ములుగు ఎస్పీ గౌష్ ఆలం**



వాహనాన్ని స్వయంగా తనిఖీ చేస్తున్న ఎస్పీ గౌష్ ఆలం

వెంకటాపూర్, అక్టోబర్ 16 : అనుమానంగా కనిపించిన ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ములుగు ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. సోమవారం మండలంలోని వెల్తుర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలన్నారు. సరైన పత్రాలు లేకుండా రూ.50 వేలకు పైగా తరలిస్తే సీజ్ చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఈ నెల 18న రాహుల్ గాంధీ రామప్ప పర్యటన నేపథ్యంలో భద్రత ఏర్పాట్లను, రామప్పలో హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట డీఎస్పీ రవీందర్, సీఐ రంజిత్ కుమార్, ఎస్సై చల్లా రాజు ఉన్నారు.

## విజయవాడ పుష్‌పుల్ రైలు ప్రారంభం

కాజీపేట, అక్టోబర్ 16 : కాజీపేట-విజయవాడ జంక్షన్ల మధ్య నడిచే పుష్‌పుల్ రైలు సోమవారం ప్రారంభమైంది. ఈ సెక్షన్‌లో జరుగుతున్న మూడోలైన్ పనుల కారణంగా రైల్వే అధికారులు నాలుగు నెలల నుంచి రైలును రద్దు చేశారు. ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు కాజీపేట నుంచి బయలుదేరి 11 గంటలకు విజయవాడకు చేరుకుంటుంది. అలాగే బల్లార్షా సెక్షన్‌లో మూడో లైన్ పనుల కారణంగా కాజీపేట-అజ్నీ మధ్య నడిచే ప్యాసింజర్ రైలును రద్దు చేసింది. అలాగే వరంగల్-హైదరాబాద్‌కు ప్రతి రోజూ మధ్యాహ్నం నడిచే పుష్‌పుల్ రైలును తిరిగి ప్రారంభించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## గోదావరిలో నీట మునిగి ఇద్దరు మృతి

- నదిలో స్నానానికి వచ్చి గల్లంతు..
- మృతులు మహారాష్ట్ర వాసులు



రమేశ్వర్ (ఫైల్)

కాళేశ్వరం, అక్టోబర్16: కాళేశ్వరంలోని గోదావరి నదిలో నీట మునిగి ఇద్దరు మృతి చెందారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా సిరివంచ గ్రామానికి చెందిన చిలుముల సురేశ్(32), సిరివంచ తాలుకాలోని రంగదంపల్లికి చెందిన కోనం రామేశ్వర్(18) శనివారం అమావాస్య రోజున కాళేశ్వరంలోని వీఐపీ ఘాట్ వద్ద ఉన్న గోదావరి నదిలో రాత్రి స్నానాలకు వచ్చి గల్లంతయ్యారు. సోమవారం అటుగా వెళ్లిన భక్తులు, గ్రామస్తులకు మృతదేహాలు కనబడడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాళేశ్వరం ఎస్సై లక్ష్మణ్‌రావు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి వెళ్లి, మృతుల వద్ద ఉన్న అధార్ కార్డుల ఆధారంగా వారి కుటుంబాలకు సమాచారం ఇచ్చారు. అనంతరం గంగపుత్రుల సాయంతో మృతదేహాలను బయటకు తీసి మహదేవపూర్ దవాఖానకు తరలించారు. మృతుల కుటుంబసభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచరణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## చెక్ బౌన్స్ కేసులో ఆరు నెలల జైలు

ములుగురూరల్, అక్టోబర్16 : చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ ములుగు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి రామ్మోహన్‌రెడ్డి సోమవారం తీర్పును వెలువరించారు. న్యాయవాది కన్నోజు సునీల్‌కుమార్ కథనం ప్రకారం.. జిల్లా కేంద్రానికి చెందిన బాల రమణారెడ్డి బత్తుల కుమారస్వామి వద్ద రూ.10లక్షలు అప్పుగా తీసుకొని తిరిగి చెల్లించే క్రమంలో చెక్కు ఇచ్చినట్లు తెలిపారు. ఆ చెక్కును కుమారస్వామి బ్యాంకులో వేయగా ఖాతాలో డబ్బులు లేకపోవడంతో చెక్ బౌన్స్ అయింది. బాధితుడు కుమారస్వామి 2019లో చెక్‌బౌన్స్ కేసు వేసినట్లు తెలిపారు. సోమవారం వాదోపవాదాలు విన్న జడ్జి రామ్మోహన్‌రెడ్డి బాలరమణారెడ్డికి ఆరు నెలల జైలు శిక్ష విధించారు. అలాగే అప్పుగా తీసుకున్న రూ.10లక్షలను చెల్లించాలని తీర్పును వెలురించారని తెలిపారు. డబ్బులు చెల్లించక పోతే మరో రెండు నెలలు జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పును ఇచ్చినట్లు న్యాయవాది చెప్పారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

గోవిందరావుపేట, అక్టోబర్16 : చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన సంఘటన మొట్లగూడెం గ్రామంలో సోమవారం జరిగింది. ఎస్సై షేక్ మస్తాన్ కథనం ప్రకారం.. ఈ నెల 14న గ్రామానికి చెందిన కురసం తరుణ్(23) బైక్‌పై పస్రాకు పని నిమిత్తం వచ్చాడు. తిరిగి వెళ్తుండగా తప్పమంచ దాటిన తర్వాత బైక్ అదుపు తప్పి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో తరుణ్ తలకు బలమైన గాయాలు కాగా చికిత్స నిమిత్తం ములుగు దవాఖానకు కుటుంబ సభ్యులు తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ ఎంజీఎం దవాఖానకు రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం సాయంత్రం తరుణ్ మృతి చెందాడు. మృతుడి తల్లి కురసం సాంబలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.